# ఉప్పు బస్తాలు




తల్లి కూరముక్క అడిగింది కోడలు పెట్టలేదు. అది కోడలు కాదు కొడుకు దాన్ని వుంచుకున్నాడు. వానికో కూతురు పుట్టింది. ఆ చంటి పిల్లను పందిట్లో వేసుకుని ముసిల్ది చితుకులేరి కట్టలు కడుతూ కోడలికి శాపనార్థాలు పెట్టింది. ముసిల్ది వేరే యింత అన్నం కుండలో ఉడకేసుకుని ఉప్పుగల్లో పచ్చిమిరపకాయో నంజుకుని యింత గంజి నీళ్ళు తాగి పడుంటుంది. అది అప్పుడప్పుడు కూర ముక్క కోసం అడిగి లేదనిపించుకుని కోడలితో యుద్ధం చేస్తుంది. కూర ముక్క వాళ్ళు పెట్టరు. కొడుకూ కోడలూ వండుకున్నది తిని లోపల దీపం ఆర్పేసి తడిక దగ్గరగా తోపి పడుకుంటారు. ముసిల్ది యివతల చూరుకింద చింకి బొంత వేసుకుని పడుకుని కూర ముక్క కోసం గొణుక్కుంటూ చంటి

పిల్లను చూసుకుంటూ పడుంటుంది.

ఆ వేళ కొడుకు రాగానే ముసిల్ది తిట్లకులంకించుకుంది. కోడలు లోపలి నుంచి తిట్లకు పై తిట్లు విసిరింది. వాడు తల్లిని త్రోసి వీపు మీద దబాదబా మొత్తాడు 'అంజా-ముండా-షో ముందు' అని తిట్టికొట్టి 'కూరముక్క' మాటెత్తద్దని ఆ స్పీడులో లోపలికెళ్ళి పెళ్ళాన్ని క్రింద పడేసి కాళ్ళతో చితకతన్నాడు. వాడనలు ఏదీ వినిపించుకోడు. ఇద్దర్నీ తన్ని కూతుర్ని వాళ్ళో కుర్చో పెట్టుకుని కుండలోని అన్నం నత్తగిన్నెలోకి వంపుకుని కూరంతా మెక్కి త్రేవ్‌మని తేన్చి 'ముండల్లారా కూరముక్క మాట ఎత్తారంటే ఎముకలు వచ్చుచేస్తానని అంతిమ వార్నింగిచ్చి పిల్లను చాప మీద పడుకోబెట్టి సైకిలు బెల్లు వాయించుకుంటూ టింగురంగాలా వెళ్ళిపోయేడు.

ముసిల్ది కూరముక్క తగూ పంచాయితీ పెట్టింది. అది చితుకులు ఏరి కర్ర దుంగలు తెచ్చి చిన్న చిన్న ముక్కలు కొట్టి కట్టలు కట్టి పదిపైసలకు పావలాకు అమ్ముతుంది. ఉప్పు బళ్ళ వాళ్ళ అడంగులు ఆ కట్టెల్ని ఎప్పుడు కప్పుడు డబ్బులిచ్చి కొంటారు. ముసిల్ది ఆ డబ్బుతో ఓ పూట వండుకుని వండుకోక యింత గంజి తాగి పడుంటుంది. దీని డబ్బుల్లో అయిదు పైసలు పెట్టి ఆముదం కొని చంటి పిల్ల మాడుకు రాసి, రోజూ ఉదయం దాని దగ్గర మిగిలిన చితుకులతో వుడుకు నీళ్ళు కాచి పిల్లకు తలంటి నీళ్ళు పోస్తుంది. పొయ్యి వేరే అయినా, కోడలు తనకు 'కూరముక్క' పెట్టాల్సిందేనని ముసిల్దాని వాదం. కోడలు పడనివ్వదు. అలవాటు చేస్తే రోజూ పెట్టాలి అందుకని దెబ్బలాట వేసుకుంటుంది. మా సంసారం మాకే గడవదు నీకెక్కడ తెచ్చి పెడతానంటుంది. కొడుకు యింటికి రాగానే రోజూ యీ తగూ రడీగా వుంటుంది. వున్నది వాడు తినేసి యిద్దర్నీ తన్ని వాడింట్లోంచి లేచి పోతాడు. ముసిల్ది ఈ తగూ పంచాయితీ పెట్టింది.

ఇలాటి తగూల్ని తీర్చటానికి ఉప్పు బస్తాల కంట్రాక్టర్ నాయుడి దగ్గరకే అంతా సీదా బిక్కి ముసిలీ ముతకా వెళ్తారు. నాయుడు పూర్వాశ్రమంలో హెడ్డు. అతడ్ని అంతా హెడ్డుగారనే పిలుస్తారు. అతన్ని పోలీసు నవుకరీలోంచి డిస్మిస్ చేశారని కొందరంటారు కాదు రిటైరయాడని మరి కొందరంటారు. ఇప్పుడు తను ఉప్పు బస్తాల కంట్రాక్టరు. ఉప్పు బస్తాల్ని కొని స్టాక్ చేస్తాడు. ముసిల్దాని జాగాలో వెనక పెద్ద నిట్రాళ్ళ పాకవేసి దాన్ని ఉప్పు బస్తాల గోడవున్‌గా వాడు కుంటున్నాడు. అతను గొంతు చించుకు తప్ప మాట్లాడడు. ఒక కాపీ యింకు పెన్సలు ఒక నోటు పుస్తకం పుచ్చుకుని నులక మంచం మీద కూర్చుంటాడు. ఆ నులక మంచం రోడ్డు దిగువనున్న ఖాళీ జాగాలో వేస్తాడు. ఆ మంచం క్రింద నుంచి ఒక మురికి కాలవ పారుతూ వుంటుంది. ఆ నులక మంచం మీద అతను భాసింపట్టు వేసు కూర్చున్న రిటైరయిన యముళ్ళా వుంటాడు. అతని కెదురుగా ఉప్పు బళ్ళు, లాగేవాళ్ళ ఉప్పు బళ్ళు వుంటాయి. అవి సుమారు ఒక డజను బళ్ళుంటాయి. తెల్లవారకుండా ఆ ఉప్పు బళ్ళలో ఒకటో రెండో ఉప్పు బస్తాలు వేసుకుని పనివాళ్ళు ఊరంతా తిరిగి అమ్మి సాయంత్రం వచ్చి డబ్బులు అప్పగించి తమకు రావలసినది మినహాయించుకుని వెళ్ళిపోతారు

ఇదేమంత సులువైన వ్యవహారం కాదు. ఉప్పు బస్తాలు అమ్మేవాడు బండి సంపాదించాలి. బండి సెకండ్ హ్యాండుది నలభై యాభై రూపాయలుంటుంది. కొత్తది నూరు దాటి పలుకుతుంది. బండి అద్దెకు తేవాలి. ఒక రూపాయో అర్ధో బండి కిరాయికింద పోతుంది. బస్తానో రెండు బస్తాలో షావుకారు నాయుడి దగ్గిర ముందు పైసలు యిచ్చి కొనుక్కోవాలి. అందరికీ షావుకారు అరువుపెట్టడు ఎనిమిది తొమ్మిది రూపాయలు మదుపు పెట్టాక ఆ బండి లాక్కుంటూ 'ఉప్పో, ఉప్పో' అని అరుస్తూ వీధి వీధి తిరగాలి. అమ్మాక అందులోనే వాడిపొట్ట గడవాలి 'పెళ్ళాం బిడ్డలు తిని బతకాలి అది ఎలాగూ చాలదు చాలదు కదా అని ఆ వచ్చింది తాగేసి పడుకుంటే పెళ్ళాం తగూ పెడుతుంది. షావుకారు సొమ్ము యివ్వకపోతే షావుకారు తగూ పెడ్తాడు. అంచేత కొంతమంది తాగేసి వచ్చి షావుకారుచేత తన్నులు తింటారు. పెళ్ళాంచేత తిట్లు తింటారు. ఈ తగూలన్నీ రోడ్డు మీదే జరుగుతాయి.

ఈ ఉప్పు బళ్ళ వాళ్ళ ఆడంగులు కూడా యిళ్ళలో కూర్చోరు. పాచి పనులు చేసేవాళ్ళు పాచిపనులు చేస్తారు. కూలి కెళ్ళేవాళ్ళు కూలి కెడతారు. చంటి బిడ్డల తల్లులు కూడా పిల్లల్ని ఏ మెట్ల మీదో. చెట్టుకిందో రోడ్డు వారనో పాత గుడ్డ వేసి పడుకోబెట్టి పనులు చేసుకుని వస్తారు ఆడవాళ్ళకు చుట్ట కర్చు సినిమా కర్చు తప్ప వేరే కర్చులేదు. ఆ అమ్మా యీ అమ్మా చేయినిదిపతే, కూరో నారో యింత అన్నం కరడో తెచ్చుకుని

ప్రాణం సుబ్రహ్మణ్యశాస్త్రి

తింటారు. వండి పెట్టేది మొగుళ్ళకే. ఈ ఆడంగులు కూడా అందూ పదీ పోగుచేసుకుని కూరా నారా అమ్మో జామకాయలు సీతాఫలాలు సపోటాలు అమ్మో రూపాయీ రెండు లాభం సంపాదిస్తారు. స్కూళ్ళ పక్కన గోనె పట్టా పర్చుకుని అందు మీద చిట్టిళ్ల వేరు సెనగ కాయలు తేగలు బఠాణీలు మరమరాలు అమ్మి సంపాదిస్తారు. ఇలా చీము నెత్తురూ కూడా పెట్టి సంపాదించిన దాంట్లోంచి కొంత మిగిల్చి ఉప్పు బస్తాలు అమ్మే మొగుళ్ళకు బళ్ళు కొని పెట్టినవాళ్లు న్నారు. బండికి కిరాయిలు కట్టిన వాళ్ళు న్నారు. ఇంత కష్టపడి వాళ్ళు హాయంగా వుంటూంటే భర్తలు తెచ్చింది తాగేసి షావుకారుకి అరువులు పెట్టేసి గొడవలు తెస్తూంటే వాళ్ళు తిరగబడి దెబ్బలాడటంలో ఆశ్చర్యం ఏమీలేదు. ఈ తగువులు కూడా రోజుకి ఒకటో అరో హెడ్డుగారే తీరుస్తుండాలి.

హెడ్డుగారు ఆడ తగవులూ మగ తగవులూ ముసిలి తగవులే కాక వాళ్ళ సంసారాల్లో వచ్చే గొడవలన్నీ కూడా విని సబుపూ సందర్భము చెప్పాలి. ఇతను తీర్చిన తగువులన్నీ తీర్పు ప్రకారం సజావైనవని కాదు తాత్పర్యం హెడ్డుగారికి ఉప్పుబస్తాలు కదలా లంటే బళ్ళుండాలి పనివాళ్ళుండాలి, వాళ్ళు నమ్మకంగా తన సొమ్ము తనకు ముట్ట చెప్పే వారై వుండాలి. ఈ వ్యాపారంలో తను మునిగి పోకుండా వుండా లంటే ఉప్పు బళ్ళ వాళ్ళ వ్యవహారాల్లో పెద్దరికం వహించక తప్పదు. అందు చేత అతనెప్పుడూ ముఖం చెండుకుని బిగ్గరగా మాట్లాడ్తాడు. నాయుడు కట్ బనీను వేసుకుని పూర్వాశ్రమంలో సంపాదించిన కాకీ నిక్కరు వేస్తాడు. లేద షర్టు వేసుకుని పంచె కడ్తాడు. అతని దగ్గరో కొత్త హెరుక్యులిస్ సైకిలుంది. దానిని బట్టి అతని సంసారం పచ్చగా వుందని గ్రహించాలి. అతను యజమానిగా షావుకారుగా వుండవలసినంత యడంలో వుంటూ కూడా మనిషై పోయి వాళ్ళలో కలిసి పోతూ వుంటాడు. ఆడంగులకి హెడ్డుమీద గురివుంది. ఉప్పు బళ్లు లాగే వాళ్ళకి భక్తివుందో లేదో చెప్పలేం కాని భయం మాత్రం వుంది, భయమంటే బండి లాక్కుంటాడని' భయం. ఉప్పు బస్తాలివ్వడేమోనని భయం.

కార్మికుల మంచి చెడ్డలతోటే కాక కార్మికుల కుటుంబాల మంచి చెడ్డలతో కూడా యజమానికి ప్రమేయం వుంటుంది. కార్మికులు పనిమానేసి దెబ్బలాడుకుంటూ కూర్చున్నారంటే పస్తులు వుండాల్సి వస్తుంది. పని స్తంభించి పోతే ఉప్పు బస్తాలు కదలవు. నాయుడు గారు కూడా నష్టపోవాల్సి వస్తుంది. నాయుడు గారికి నష్టం వస్తుందేమోనని భయం. అందుచేత అతను జాగ్రత్తగా వాళ్ళవిషయాలన్నిట్లో శ్రద్ధతీసుకుంటాడు.

ముసిలి కూర తగూ తెచ్చే సమయానికి అక్కడ మరో దెబ్బలాట జరుగుతోంది. అక్కడో ఆడది హెడ్డు ముందు ఏకరువు పెడ్తోంది దాని కడుపులోని బాధ.

యీడికి మొన్న సుట్టుకొత్త నాస్పెకి కొత్త బనీను.నాకేక్కొనిచ్చినాను.తలంటు నీళ్లోసి యిందరా సుట్టుకోమని తువ్వాల నానే తీపిచ్చినాను. ఏవిరా—పలకవు? నానిచ్చినానా లేదా?' అని వాడి తలకు వున్న తుండు లాగి హెడ్డు మంచం మీద పారేసి గుండెలు బాదుకుంటూ రాగాలెట్ట నారంభించింది.

హెడ్డు: 'ఆగవమ్మా ఆగు! యింతకీ తగువేటి చెప్పు—'

ఆమె: 'బాబూ యీడి బండికి యినప సుట్లు వేయించినపుడు నాకాలి ఎండి గుల్ల కడియాలు అమ్మినానో లేదో సెప్పనండి.'

అతను (భర్త) 'ఇచ్చినావే-నానిప్పుడే టన్నాను? యివ్వలేదన్నానా?'

ఆమె:- 'మొన్న సంకురేత్రికియీడికి పంచల సాపు పెట్టినానా లేదా అడగండి.'

భర్త:- 'పెట్టినాయే పెట్టినావు. నాను కాదన్నానా!'

ఆమె:- 'మరిప్పుడీడి కేటీపోగాలం. నాకు తిండికి రూపాయిన్నరీ కుంటున్నాడు.'

భర్త:- 'నా దగ్గర లేయే - వుంటే నానివ్వనా—'

ఆమె:- 'వోరిపీ జిమ్మడ. నువ్వు తాగేస్తున్నావురో....యీడ్ని నమ్మకండి. డబ్బు లివ్వడింటికాడ నా బిడ్డలూ నేనూ ఏటి కావాల్రో దేవుడా!'

హెడ్డు:- 'రోజూ డబ్బు లివ్వటం లేదేట్రా యింట్లో?'

భర్త:, 'మీ సొమ్మిస్తే మీ రూరుకుంటారేటి? మీ కిచ్చాక నా కాడేటుంటాదండి? పింకి పంచీలో సిన్ని పైసా లుంటే రోజెల్లా గడుస్తాదండీ!'

హెడ్డు: 'అంతా నా కెక్కడిస్తున్నావురా రాస్కెల్? నాకే అరువు పెడుతున్నావు?'

భర్త:- 'పురా మాటే సెప్పండి దీన్తో—మీరు సెప్తే యినుకుంటాది? నాకాడేటుంది? టీ సుక్కల్తాగడం కూడా తప్పేనా అంట?'

హెడ్డు:- 'వోరి—నీవాటా రెండున్నరో, మూడో మిగుల్తుందా లేదా? అందులో ఓ రూపాయిన్నర డబ్బులు దాని మొహన్న కొట్టారా....'

భర్త:- 'నా కాడెలాగ మిగుల్తాదండీ? మీ కరువెట్టినట్టే దానికీ అరువెడతన్నాను. మీ రూరు కొంటున్నారుగాని

అది పూరుకోడం లేదు. నా రింత జేసుకుని ఒంటి కాలిమీద నెగిరి పోతుంది నా మీన.'

ఆమె:- 'ఒరోరి - నకు తిండికి డబ్బులు అరువెడతావా? న నొప్పను. నా నొప్పను. నా గుల్ల కమ్మల దబ్బిచ్చేయ్. నాను కొన్న తువ్వాల బనీనూ వంచె దబ్బిచ్చేయ్. నీ బండికి నాను మదుపెట్టిన వలలై రూపాయలిచ్చెయ్. యిచ్చెయ్' అని ఆ ఆడ మనిషి ఉప్పు బండి చక్రాన్ని కదలనివ కుండా పట్టుకుని లేపింది. దాని మొగుడు బండి తోలి వివ్వకపోతే వేనేటి సంపాదిస్తానని అన్నాడు. బండి కదలకపో హెడ్డుగారి కూడా వచ్చం రాక తప్పదు. అందుకని హెడ్డుగారు జేబు లోంచి ఆర్రూపాయ తీసిదా చేతిలో పెట్టి బండిని వదు మన్నారు. అది ఆ ఆర్రూపా యలూ దాని మొగుడి మొహాన్నేసికొట్టి నా నలలై రూపా యలూ గుల్ల కడియాలు సొమ్ము తుండు పంచెల చప్ప సొమ్ము తిరిగిస్తే కాని బండి విడ్వనని మొండి పట్టుపట్టింది. బండి నాది నా బండికి నేనమ్ముకుని నా సొమ్ము నేను రాబట్టుకుంటానని వాదించింది.

దానికి మొగుడి మీద ఆ క్షణంలో విరక్తి కలిగింది. దానికి వాడి మీదున్న భ్రమలన్నీ పటాపంచలైనాయి. అది మొగుడ్ని ముద్దుచేసిన మాట నిజమే-చివరకు హెడ్డుగా రామాటే అన్నాడు.

'హాపే-అడికి తలగుడ్డా సంచల చాపూ కొని పెట్టమని విన్నెవరడిగారు? అది బండికి నీ గుల్ల కడియాలు చెరిపించి ఇనప మట్లు చేయించమని ఆడడిగాడా విన్ను? కిరాయి బండి తొక్కుంటుంటే విన్వే ఆడికి బండి కొనిచ్చావు. నీ కిష్టమై కొనిచ్చావా లేదా-' అది తల వూపింది.

'మనలాంటప్పుడు ఆ సొమ్ము తెమ్మంటే ఆడిప్పుడెక్కడ్నుంచి కొట్టుకొస్తాడు? లెగు-లెగు-బండి కాడ్నుంచి లెగు' మరో రూపాయిస్తున్నాను నా సొమ్ములోంచి ఈ ఏడ్రూ రూపాయలు, పట్టు గెళ్ళి వోడుకో - ఆడదానివని సూస్తన్నాను. ఇసిరా తల సాగల్ను. ఏటనుకొన్నావో? మరి జబర్దస్తీ సాలించు అని హెడ్డు ఏడ్రూపాయలూ దాన్చేతిలో పెట్టి దాన్ని నెమ్మదిగా బండి చక్రందగ్గర్నుంచి లాగి పంపించేసి 'ఎదవ ముండా కొడకా-నన్నానోడు పుతాడనక దానికి రూపాయి ముచ్చవుకా యిచ్చెయ్ యీ రోజు సుంచి-తాగుడెందుకురా నీకు-లంజ



కొడకా. చూశావా - అదే రైటు-మాయలో పెట్టి దాన్ని పంపించేశాను. అది ఏడుస్తూ ఎల్లి పోయింది. దానుసురు నీకు తగిల్తే మసై పోతావురా రాస్కెల్! అని దులిపాడు. ఆ వెళ్ళి పోతున్న ఆడమనిషికి ఆ ఏడ్రూపాయల మీద ఏపీ భ్రమలేదు. తానన్నీ కొనివ్వడం తనదే తప్పన్నాడు హెడ్డు బాబు. దాని మాతృత్వపు పునాదుల మీద గట్టి దెబ్బ కొట్టాయి హెడ్డు బాబు మాటలు 'పగలల్లా అదట్టాగే అరుస్తాది' అన్నాడు దాని మొగుడు తల పాగా చుట్టి ఉప్పు బండిని రోడ్డు మీదకు లాగుతూ ముసి ముసి నవ్వులు నవ్వుతూ.

హెడ్డుబాబు ముసిల్దాని కేసి తిరిగి—' 'ఏటి మామ్మా' అన్నాడు.

ముసిల్ది బావురుమంది.

'కూర తగువేనా?' అన్నాడు మళ్ళీ.

'సీవ్ నిజం సెప్పు బాబూ! ఈజాగా పట్టా ఎవురిది? నాదా, కాదా? ఆదేం సేసిండు నా కొడుకు? ఏలి ముద్దర్లేసించి ఆ ముక్క అమ్మిండు. సైకిల్సాపు పెట్టినాడు ఇప్పుడీడ నీ ఉప్పుబస్తాల జాగా నాదేనా, నా పట్టాలోదేనా? ఆ సొమ్మో అదే కాజేసిండు. ఈడి పిన్నమ్మ వయసు ఆ బోగం—తో పోతా వుంటే నా నేనా నీకాడ తగువు పెట్టి నా కొడుక్కి పెళ్లి సేసిద్దానని మాట్లాకింది? పెళ్లి కాలేదు. ఎవత్తినో ఒకత్తిని ఎంటెట్టుకొచ్చాడు. ముసిలి ముండాని కసూరు కింద సాక్ష అన్నాడు. దానికి సీరలెత్తెచ్చాడు, రవికలెత్తెచ్చాడు, ఎంటేసుకుని తిప్పాడు. దాని కడుపునో కాయ కాస్తే నా రకతంలో రకతననే కదా ఆ గుంటముండకు నీల్లోసి ఆవదం రాసి రోజూ పది పైసలు పావలా ఖర్చు చేస్తున్నది. అ పావులాకి నాకు కూర ముక్క రాదా? వస్తాది. కాని అదెందుకు ముసిలిముండా నువ్వీ కూర ముక్క నంజుకోయ్ అనకూడదా? నాకా అక్కనేదా అని పెద్దమడిసిని విన్నడగతన్నాను. నా కంటికి సూపు నేదు. కోడలుముండ మాత్తరం అత్తముండా ఈ సేపముక్క కొరుక్కో. యీ రొయ్యల పులుసు నంజుకో అనదేని?' అని కొంచెం ఆగి 'ముసిల్దానికి తిండి మీద బెమ పోదం తప్పా? నివ్వే సెప్పు ఎడ్డు బాబూ' అని కళ్ళు తుడుచుకుంది. ఏళ్ళు ముదిరి కీళ్ళు సడలి వీధిలో పారేసిన ఒడిలిపోయిన వంగపండు లాగుందా ముసిల్ది.

హెడ్డు నులకమంచం మీద సర్దుకుని కూర్చుని' ఈ మాత్తరానికి తగువెందుకు నీకుండా నీ వొణ్ణం నివ్వే వొండుకుంటావు గదా? కూరముక్క కొనుక్కో రాదా? ఆ పావలా పరకా చితుకు లేరి పోగుచేసి ఆ గుంటముండకు ఖర్చు సెయ్యమని ఆల్లతో తగువులు పడమని ఎవురు సెప్పారు. నీకు? పావలిలాగిచ్చెయ్. నీకు మాంసం, సేపలు తెప్పించి పెడతాను. సరా....' అన్నాడు.

ముసిల్ది సూదుల్లాటి సూపుల్తో గుచ్చి చూసింది. 'హెడ్డు బాబూ! నువ్వు సెప్పిన పాటి నాకు తెల్దేటి? మాంసం నేను తిన్లేదా.

సేపల పులుసు నేనెరగనా— దరమం సెప్పమన్నాను గాని....'

'సర్లె మాపిటికాడు రాంగా పిలిసి నివ్వన్నట్టే అడుగుతాను.'

'అడగటం కాదు బాబూ! దిమంది లోని పెట్టి ముసిల్దానికి కూ ముక్క ఎట్టలేని నివ్వేం మొగోడివిరా ఎ వా అని ఓలకడిగెయ్యి.'

'అలాగలాగే!' అని హె బుర్ర వూపి చెవిలోంచి పెనిసలు తీసి పుస్తకం మీద లెక్కలు రాసుకుంటూ కూర్చున్నాడు.

అక్కడే మట్టిలో ఆడుతున మనవరాలి ముండను చంకనేసుకు ముద్దులాడుతూ ముసిల్ది లోపలికెళ్ళిం .

అంతలో మరో తగువొచ్చింది. వాడూ ఉప్పుబండి వాడే! ఇ రు కొట్టుకున్నారుబక్కగాతాచుపాములా న్నవాడు దుక్కలా దొంగమొగం వేస కున్నాడిని చావ చితకగొట్టేశాడు. దుక్క డి పెళ్లాం ఆడపులిలా రంయ్-రంయ్ మ ఖా వచ్చేసింది బూతులు తిడుతూ. సన్న రివటలా ఉన్నవాడు లావాటివాడి మీద పడిపోయి కుమ్మేస్తూంటే ఆడపులి వెళ్ళి రిచేసింది. 'అమ్మ లంజా' అని కొంగుచ కువి పరా పరా లాగేశాడు ఒంటిమీద బట్ట . అదెళ్ళి మునిసిపాలిటీ! చెత్తకుండీలో ార్చుంది. కూర్చుని బండ బూతులు డుతోంది. హెడ్డెళ్ళి ఆ దిసమొలదానికి నపై మీది తుండు పారేసి సన్నటాడ్నొది లేపి లావుపాటి వాడికి రెండు తగల్ని ' 'చెప్పు లంజకొడకా ఏం జరిగింది?'' అని దబాయించాడు. ఈ తగువు చూస్తు జనానికి సన్నటాడ్ని ఎందుకు కొట్ట దా అనే దవుటు కలిగింది. ఆ ముక్కే అడిగారు.

'ఈ దొంగమొగం వ డున్నాడు చూశారా - యీడేనండి యీ తగువుకి మూలం. ఆడి బజారాడికుంది. ఈడి బజారీడికుంది. ఆడి కొట్లన్నిటికీ యీడెళ్ళి ఉప్పు తోలడం నవబేనా? ఇలా దగుల్బాజీ పని చేయటం యిది మూడోసారీ నెలలో— సీ! కుక్క బుద్ధి.'

'మరి మొగాళ్ళ మొగాళ్ళ తగువుల్లో ఆవిడెందుకు రంయ్‌మంటా దిగడం?' అన్నారెవరో!

'దానికి ఔంపరు నాకు బాబూ!'

'అందికే అది చెత్తలకుండిలో నంగా దిగడింది.'

'దానికి ఔంపరు పీవైతే నడిరోడ్డు మీద దాని కోక లాగియ్యమన్నారు కావును. దాని సీర దానికిప్పించెయ్ ఎడ్డు బాబూ!'

'ఓరెర్ర మిరపకాయ్. దాని సీరట్టిగెల్లి దాని మొహాన కొట్టిరా! అది చెత్తకుండీ లోంచి దూకేసి చీకట్లోకి పారిపోయింది చీరుచ్చుగుని.

'మరింకేటి రోజల్లా తగువేనా!.... యాపారం లేదేటి? బస్తాకి రూపాయిచ్చేయిండి బస్తా లొగ్గేసినోళ్ళు—' అని గర్జించాడు హెడ్డు. అంతలో—

'గురో దీనికేరట్రు మంచిది కాదు' అంటూ తాగేసొచ్చా డొకడు. వాడి వెనక్కాలే వాడి సతీమణి అరుచుకుంటూ ప్రవేశించింది.

'ఎడ్డు బాబూ! నేనాడదాన్ని. నాస్లం జనే.... నేనొప్పుకుంటాను. నేనాడికాడీడి కాడ తొంగుంతాన్నా కిష్టవైతే. నాకు ముగ్గురు బిడ్డలు. ఆళ్ళకి నానేటి పెడతాను? నానేటి తింతాను?' అని కడుపు బాదుకుంది.

'ఇది సంద్రవే యిది కడుపు కాదు. ఇలాటి మూడు సంద్రాన్ని నేను మేపాల. ఈ లంజికొడుకు నామొగుడు—నా మొగుదేటి? తాగి నచ్చినోడు. పావలా ఏరకిచ్చానని నాకు సెప్పమనండి.'

'ఆదు కాదే లంజా నువ్వే తాగొచ్చినావ్.' అని గుడ్లెర్ర చేసాడు హెడ్డు దాని ధోరణి కడ్డొస్తూ.

'మరల్లాగడుగు బాబు దాన్ని. దాని కేరట్రు మంచిది కాదు.'

'నువ్వొల్లకుండొరే - అవును గాని పట్లీకున ఎబిచారినని సెప్తావుటే లంజా?' అని హెడ్డు కోపంగా ఆ ఆడదాన్ని ప్రశ్నించాడు.

ఆడ లక్షణాల్నన్నీ గాలికెగర కొట్టేస్తూ ఆ డేంజరస్ మగిళ అందుకుంది ఆవేశంగా.

'ఆ మాట మీద నిలబడు ఎడ్డు బాబూ! నే నెబిసార్నే-కానీ యీడ్ని కట్టుకున్నాక నీతిగా నిలబడ్డానా లేదా? లేదనమను. ఆడికి పుట్టిన ముగ్గుర్ని పీకల్లకాడ పీక లెగ్గోసి నేనెల్లిపోతాను ఏట్లోకి.మా బతుకు లేం బతుకులు బాబూ-సీ. ఎదవబతుకులు' అని కొంద్రించి ఉమ్మేసింది. నేల్తో నేల చరుస్తూ 'నేనెబిసార్ని మల్లీ ఎప్పుడైనానో కనుకో!' అని పొట్ట బాదుకుని 'ఇల్లిదిగో యిక్కడుంది అగ్గి. ఆ అగ్గి రాజుకుంటా. కాని పని కుక్కమాంసనైనా కక్కుర్తి పడనివోడెవడైనా వుంటే నువ్వే సెప్పు. చెప్పుచ్చుగ్గొట్టు పడతాను.'

'సర్లేయ్ నువ్ పతివ్రోతవే! కాని అప్పుడప్పుడు నీ కేరట్రు మంచిది కాదవునా?' అన్నాడు మొగుడు.

'అవున్రా నువ్వు తడిగుడ్డతో నా బిడ్డల పీక కోసి పోతావుంటే, తాగి తందనాలాడ్తవుంటే నేను కానిముండవనిపించుకునే నేనీ పిల్లలకి వొణ్ణం ఎట్టుగుంతున్నాను. నా వొంట్లో మాంసం అమ్మి నా పిల్లలి సాగుతున్నాను. ఇది తప్పు నేసోడెవుడైనా వుంటే నా ముందుకు రమ్మను' అని అరిచింది భద్రకాళిలా.

హెడ్డు కొంచెం తగ్గారు. తగ్గి బేబు

లోంచి రెండ్రూపాయ తీసి 'అమ్మ యీ రెండుచ్చుగుని నువ్వింటికెళ్ళిపో. ఒరే ఎదవా - ఆయమ్మి నీబిడ్డన్నీ. దీన్ని బజారు మీదకి తరివేసి సీకేటి సినిమాల సికార్లూ-ఇదిగో అమ్మీ నీ వోరోవికి ఐదు రూపాయలిస్తాను. నాక గొట్టుగెళ్ళు. మరి మాట్లాడకు. కోర్టు మెట్లెక్కరి సెయ్యకు. ఎల్లు. తిన్నగెల్లి కూకొంటుక తిను' అని తుపానులాగొచ్చిన ఆ ఆడదాన్ని పంపించేసి. హఠాత్తుగా జ్ఞానోదయమైన వాడిలా పక్కనున్న శివ్యన్ని పిల్చి 'ఓరి బాబూ? ఆ కత్తికుండీలోంచె నా పవ్వాలెత్తుకుపోయిందిరా. దేగెల్లి వొట్టుక రా-మూడ్రూపాయిల ముచ్చుకకటవన్రా ముచ్చట వడి కొన్నాము....' అని వాపోయాడు హెడ్.

కూర తగూల్ని కుక - తగూల్ని అన్నీ తీర్చాక ఎవరింటికి వాళ్ళు వెళ్లాక మంచం ఎత్తేవ. గోడవున పాకలో పడేసి. ఓ పోరా తాగి కుర్రాడితో చిల్లర దెప్తావని చెప్పి సైకిలు స్టాండి తీసి నడిపించపోయేసరికి వెనక చక్రంలో గాలి పోయి బండి నేలకతుక్కు పోయిందని తెలిసింది. హెడ్డుబాబుకి గన్తో లోకం మీద చిర్రెత్తుకొచ్చింది. గాలి లేని సైకిల్ని నడిపించుగెళ్తూ—

'ఇదేటి లోకం? ఇదేటి మాయ—ఈ లోకమిలాగెందుకుంది? ఈ మడుసులిలా గెందుకున్నారు: రోజల్లా వీధి వీధీ తిరిగి ఉప్పమ్ముకుంటా రెండ్రూపాయల్డబ్బులు రాలడం కష్టం గదా? ఆ కష్టం మీద వేమ బతకాలి, గోతికాడ నక్కలాగ ఈ కుళ్ళు కాలవ మీద నులక మంచ వేసుకుని ఒక్కొక్కడి దగ్గరా మెల్లో పెయ్యెట్టి వసూలు పేస్తేవేగాని నా డబ్బులు నాకు రావు. ఈ ఉప్పుబస్తాల డబ్బులు వసూలు చేసుకుందుకు అళ్ళ కూర తగూలూ కుక్క తగూలూ. లంజల తగూలూ అన్నీ తీర్చాలి. నేనేటి పీకర్నా జడిజీనా రిపై




రయిన పోలీసోడ్ని. నాకు దెలిసి చచ్చినంతమట్టుకూ రావుడు బీవుడ్ని కొడితే బీవుడు సోవుడ్ని కొడతన్నాడు. నన్ను ఉప్పు బస్తాల లారీవోళ్ళు కూలీవోళ్ళు వానదేవుడు కొడితే నేనీళ్ళని కొట్టక తప్పటం లేదు. కూర ముక్క ముసిల్దేటంటి? చావుకు కాళ్ళు సాచినముండ; నాకు కూర ముక్కకు అక్కు లేదా దరమం సెప్పమంది. పని సేయటానికి అక్కుందిగాని తినడానికి అక్కు లేదా అని అడిగింది. దంగై పోయానా లేదా? ఉప్పుబండీలాగే ఎదవకి బనీనూ తువ్వాలా ఆడి బండికి గుల్ల కడియాలమ్మి ఇనప సుట్టేయించిన అదది రూపాయిన్నర డబ్బుల కోసం బండీ చక్రాన్ని తిరగనివ్వకుండా' సతీ అనసూయ సూరుడ్ని అడ్డినట్టు అడ్డిందా లేదా? దాని మొగుడి మీద తిరగబడిందా అది. కాలచక్రాన్నే పట్టుకుని ఆపేసేలాగ దెబ్బ లాడిందే? అప్పన్నిజవే—తిండే లేకపోయాక యీ పెపంచకంలో మడుసుల కేటుంది? తిండి కోసం దెబ్బ లాడ్డానికి దానికే అక్కుందా లేదా-అంది. ముగ్గురు బిడ్డల తల్లి తాగినోడి పెల్లాం మూడు కడుపులు మూడు సంద్రాలంది. ఒంటి మాంసం అమ్ముకునే నా పిల్లలకి తిండి పెట్టాల - పెడతానని మంగమ్మ శపదం చేసిందది. దాని మాటా నాయవే-అది పబ్లిగ్గా మొగుడికాడ పతివ్రాతనే. తిండికాడ ఎబిశారం సెయ్యక తప్పటం లేదంది. ఈళ్ళలాగై పోడానికి యీళ్ళు చేసిన పాపనేటి? ఈళ్ళు దొంగతనాలు చేస్తే, లంజతనాలు చేస్తే శిక్షించడానికి జైళ్ళున్నాయి. ఈళ్ళని రక్షించడానికెవడున్నాడు? ఒకడూ లేడు, ఇలాటి దవల కోసం గవర్మెంటు ఏటిజేస్తంది? దేముడిలాటి గాందీబాబే! దేముడి తమ్ముడిలాటి నెహ్రూబాబే యిలాటిదవల కేటి చెయ్యలేక పోనారు. ఇలాటిదవలకి ఓటు అక్కిచ్చి నేనోటిస్తా - మవ్వోటియ్యంటున్నారు. ఓట్ల పండుగొస్తే పెద్దబాబులొచ్చి డబ్బులిస్తారు తాగిస్తారని తెల్సు - అంతకంటే మరేటి తెల్దు. ఓటు అక్కువుంది కన్క ఓ గ్లాసుడు సారా దొరికితే దొరుకుదేనో. ఐదో పదో ముడుతుందేవో-అంతకంటె యీ ఎదవలు పార్లమెంటు కెళతారా. అసెంబ్లీ స్పీకరవుతారా. పెజానాయకులవుతారా? కూలోడు గవర్నరు కాడు గదా! కూలోడు పరిపాలించడు కదా! కూరముక్క అడిగిన ముసిల్ది భరతమాత కాదు కదా! తిండిలేని ముండాకొడుకులకి రూల్సేటి అక్కులేటి పవర్సేటి? అయ్యెవరికున్నాయి? అన్నీ

వుంటే అయీ వున్నాయి. లేకపోతే ఏట్నేదు. రిషైరయిన పోలీసోడ్ని నేనే టిలా గాలోచిస్తన్నాను? నా దగ్గరిప్పుడే టుంది? పోలీసు వాసనుం ఆ వాసనుంచి గనుకే అమ్మా-అయ్యా పెట్టిన పేరొదిలేసి 'ఎద్దు బాబూ' అని అంటూ నాకాడికొస్తు న్నారు. నేనప్పరు క్లాసోళ్ళ-కాను కాను. మరి నేనేటి? షావుకార్నా ఎనకచక్రంలో గాలి లేదు. ముందు రోడ్డు కనబడ్డం లేదు. లాంతరు స్థంభాలు ఎలగడం లేదు. నేను కిందోళ్ళలో మీదోడ్ని- మరింత కింది కెళ్ళి పోకుండా క్లాజారకుండా జాగర్త గుంటున్నాను. మీదకెళ గల్నా-ఎళ్ళలే నెళ్ళలేను అంత మాత మన్దగ్గిరలేదు.' అని బీకీ మీద బీడీ ముంచి ఆలోచిస్తూ వస్తూన్న హెద్దు బాబుకి 'కూర ముక్క తగూ' తెచ్చిన ముసిల్దాని కొడుకు కట్టేయ బోతున్న సైకిల్ షాపవ పడింది,

'కట్టెయ్యకు - కట్టెయ్యకు. ఎనక చక్రానికి రెండు దెబ్బలు కొట్టు....' అని సైకిలు స్టాండేసి చెట్టుకి గొలుసుల్తో కట్టే సిన పాత టైర్ల మీద హనుమంతుడిలా కూర్చున్నాడు. ఎర్ర బాగా మును పెప్పుడో తెల్లగా వుండి ఇప్పుడు సైకిలు షాపు మరకలతో నల్లగా తెల్లగా పొడలు పొడలుగా వున్న చెర్లి చొక్కా వేసు కున్న రంగడు గాలి కొడ్తున్నాడు.

'ఆవున్రా రంగా ముసిల్దాన్ని సరిగా జూసుకో రాదట్రా - ఎన్నెందుకలాగేడి పిస్తావు....' అని ముసిముసి నవ్వులు నవ్వుతూ అడిగేడు కూర ముక్క మాటెత్త కుండా.

'కొంచెం క్లాసుగుండాలంటే మాకు సంపాదించింది మాకే సాల్దు గురూ!' అన్నాడు రంగడు.

'అదేట్రోవ్-క్లాసేటి మనకి క్లాసేటి?' అన్నాడు ఆశ్చర్యబోతూ హెద్దు బాబు,

'నీకు తెల్దు గురూ! ఆడోళ్ళనెప్పుడూ యిడగొట్టి వుంచాల....

'అదేటిరా రంగా?'

'ముసిల్దీ నా పెళ్ళావ్ కలిసిపోతే ఆళ్ళి ద్దరూ మన్ని తినేస్తారు గురూ!'

మరిద్దరూ జట్టీ వేసుకుని తిట్టుకుంటే నీకేట్రా సుఖం?'

'తంతే ఆళ్ళిద్దరూ కయ్-కయ్ మన కుంటూ పడుంటారు. ఆళ్ళు కలిసిపోతే రాజేసేస్తారు '

ఓరి అందుకేనేటి ఈ కూర తగువు? ముసిల్ది బతికినన్నాళ్లు బతకదు కదా.... కుర్రముండని పేణంగా సూసుకుంటుంది గదా ...దానికో కూర ముక్క పారేస్తే తగువు తెల్లారిపోద్దని నేనంటున్నాను.'

ముసిల్దాన్ని లోపలికిరానిస్తే మరక్క డ్నుంచి కదల్దు. మాకున్నది ఒక చే జాగా - నాకు కొంచెం క్లాసుగుండాల నుంటుంది. మేం పడుకోళ్ళం మావా! మా పద్దిన అదెల్లాగుంటది? నువ్వు నువ్వే సెప్పు.'

మరరాటప్పుడు దానికో పాకేపించు. ఓ రూపాయి డబ్బులు దాని మొహాన్న కొట్టు.'

'నీకు తెల్దు మావా! మొగోడాపాటి ఉగ్రం మాపెయ్యకపోతే అత్తే-ఇత్తేమని మన్ని మింగేస్తారు. మనకాదేటుంది? టిపిను-టీ సుక్కలు సినిమాల్లేక పోతే క్లాసుగుండదు. ముసిల్ది నేను సచ్చేనాటి దాక బతికుంటే మనం జల్సా చేస్తే సెప్పుడు? ఇస్త్రీ మడత వెయ్యాలనుంటది. క్లాసు హోటలు కెల్లాలనుంటది. వారానికో రెండు మూడు సుట్లు పిక్చర్ కెల్లాల నుంటది. నేను సంపాయించుకుని కర్చు పెడతన్నాను. వోయిదాల మీద సేతి రేడి మో కొనాలని ప్లానుంది.'

ఒరే బాబూ-వోయిదాలమీద రేడియో కొను వోయిదాల మీద ముండనుంచుకో! వోయిదాల మీద కన్న తల్లిలా గొస్తదిరా రంగా? నేపన్నానని కోపం చేసుగోకు. దానికో కూరముక్క పారేస్తే నీకేటడ్డు? అది నీ జల్సాలకేటడ్డు? నువ్ క్లాసుగుండు నే కాదన్ను-పెళ్లాం పక్కలో కొచ్చిందని తల్లిని తగిలేస్తావురా రంగా?'

రంగడు మాట్లాడలేదు.

* * *

ఉప్పు బస్తాల చాటున రంగడి పెళ్లాం ఉప్పు బళ్ళ కుర్రాడెవడితోనో పడుకుంటగా చూపు నరిగా ఆనని ముసిల్ది కర్రెక్టుగా పట్టేసింది. ఉప్పు బళ్ళ చాటున బస్తా వెన కాల ఆదిలాటి చీకటి తప్పుల్ని చాలా చేసింది. రంగడు దాని వొళ్ళు హూనం చేసినా అది దాని సైజగుణం రూనలేదు. హెద్దు బాబు అడ్డుకుని రంగడ్ని లాగి అది దెబ్బలకు సచ్చిపోతే నువ్వు జైలు కెళ్తావురోనో. అక్కడ క్లాసుగుంటుంది నీకు అని బెదిరించాడు.

'నేనాడి పెళ్ళాన్ని కాను. నేనేడు పుస్తె కట్టిన మొగుడూ కాద'ని సోడాబండి వాడితో వెళ్ళిపోయింది.

'ఒరే రంగా బతికి బయట పడ్డావురా' అని మెచ్చుకున్నాడు హెద్దు. ఉప్పు బస్తా లుండటంవలన ఉప్పు బళ్లు వాకిట్లో వర సగా చేరటంవలన కూలివాళ్ళలో సరసా లెక్కువయాయి.

ముసిల్ది మళ్ళీ గుడిసెలో దూరింది.

గుడ్డ ఉయ్యాలలో కుర్రముండ పడు కుని కేరింతలు కొడుతోంది. రంగడు కూడు తింటున్నాడు. చేపలకూర రొయ్యల పులుసు ఒంపింది గిన్నెలోకి తల్లి.

'అది బాగా వొండుతుందే సేపల కూర' అన్నాడు కొడుకు.

తల్లి తల వూపింది.

'నువ్వు తిన్నావా?....' అన్నాడు కొడుకు.

'నాకూ సయించలేదురా!....' అంది తల్లి.

ఇంట్లోంచి ఆడది వెళ్ళిపోతే కలిగే వెలితి దుఃఖం ఆ పాకంతా విండిపోయి నట్టు వుంది.

కూర తగూ ముగిసింది. ♦